604) కన్నడగౌళ

ప|| దైవమా నీవే యిందు దయ దలచుటగాక | తోవనున్న జీవు లెట్లు తోసేరు నీమాయ ||

చ|| పలుచవులందునెల్ల ప్రాణమే మిక్కిలి చవి | బలిమి తీపులలోన బ్రాణమే తీపు |
యిలపై బూజ్యులలోన నింతులే కడుబూజ్యులు | తలచి జీవులు యెట్టు దాటేరు నీమాయ ||

చ|| తగుచుట్టరికాలలో ధనమే చుట్టరికము | జగతి గట్టనికట్టు సంసారము |
వగలైనగుణాలలో వైరమే నిజగుణము | జిగి బ్రాణు లెట్లు గెలిచేరు నీమాయ ||

****************************************************************************************



****************************************************************************************

చ|| తమలో నెవ్వరికైనా తమజాతి తమనేర్పు | తమకు నెక్కుడై తోచు తక్కువెవరు |
నెమకి శ్రీవేంకటేశ నీదాసులకే కాని | భ్రమసినజీవులెల్లా బాయరు నీమాయ ||

605)